www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 19 అక్టోబర్ 2023
5

అన్నమయ్య

అభ్యంతరాలను నిశితంగా అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి-పీలేరు: ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించే అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేయాలని తహశీల్దార్లకు ఆర్డిఓ గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన రాజకీయ పార్టీల సమావేశం అనంతరం ఓటరు జాబితా తయారీపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ గతంలో టిడిపి అందించిన 6097 అభ్యంతరాలపై ఇప్పటికే సమగ్ర నివేదిక తయారు చేసి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంపామని, ఇటీవల వైసిపి అందించిన 2242 అభ్యంతరాలపై పరిశీలన జరుగుతోందన్నారు. మరో వారం రోజుల్లో అది కూడా పూర్తి చేసి నివేదిక అందిస్తున్నారు. ఈ నెల 27వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా రానున్నదని, జాబితా వచ్చిన తరువాత దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు 40 రోజుల సమయం ఉంటుందన్నారు. ఆ సమయంలో అందే అభ్యంతరాలను పరిష్కరించి పరిశుద్ధమైన ఓటరు జాబితా తయారు చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు ధనలక్ష్మమ్మ, భాజాబీ, నరసింహులు, ప్రదీప్, కలికిరి సీనియర్ అసిస్టెంట్ హస్సేనర్, రామ్మోహన్, బిఎస్‌పి ప్రతినిధి ఎంసిపి రమణ, జనసేన నాయకులు గజేంద్ర, హరీష్ పాల్గొన్నారు.

'ఉక్కు' స్థలాన్ని పరిశీలించిన జపాన్ బృందం

హెలీప్యాడ్ వద్ద జెఎస్‌డబ్ల్యు బృందంతో జపాన్ పరిశీలకులు

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లి వద్ద కన్యతీర్థం సమీపంలోని ఉక్కు పరిశ్రమ స్థలాన్ని జెఎస్‌డబ్ల్యు, జపాన్ బృందం పరిశీలించింది. బుధవారం ఉదయం స్టీల్ ప్లాంట్ వద్ద వారికి ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు స్వాగతం పలికి ఉక్కు పరిశ్రమ స్థలాన్ని చూపించారు. అనంతరం జెఎస్‌డబ్ల్యు, జపాన్ బృందం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మొదటిసారి వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు శంకుస్థాపన చేసిన విషయాన్ని, రెండవసారి జెఎస్‌డబ్ల్యు వారిచే ఈ ఏడాది ఫిబ్రవరిలో శంకుస్థాపన చేసిన విషయానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ బి.బలరాం, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.రామలింగేశ్వర, సైట్ మేనేజర్ కె.శాంతి స్వరూప్, డిఇఇ. ఎస్.విజయకాంత్‌రెడ్డి జెఎస్‌డబ్ల్యుకు కేటాయించిన స్థలాన్ని, ఇక్కడి పరిస్థితుల గురించి వివరించినట్లు సమాచారం. స్థలాన్ని పరిశీలించిన బృందంలో జెఎస్‌డబ్ల్యు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ బేడీ, డైరెక్టర్ కనకరావు, డిజిఎం వికాస్ కుమార్‌లతోపాటు జపాన్‌కు చెందిన మునియోసో నకాటాని యమాటో కోజియో, తోసియుకి యోకోయమ, స్థానిక వైసిపి రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అప్పర్‌భద్రతో 'కెసి'కి ముప్పు

- బ్రిజేష్ ట్రిబ్యునల్‌తో జిల్లాకు 'గండి'
- జిల్లా ప్రాజెక్టుల సమీక్షకు దిక్కులేదు
- అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణేదీ?
- కృష్ణాజలాల పున:పంపిణీ రాష్ట్ర స్థాయి సదస్సులో పలువురు వక్తలు

అభివాదం చేస్తున్న వివిధ పార్టీల నాయకులు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ఎగువ రాష్ట్రమైన కర్నాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుతో కెసి కెనాల్, తుంగభద్ర హైలెవల్, లోలెవల్, చిత్రావతి ప్రాజెక్టులకు ముప్పు ఎదురు కానుందని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం కడప నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో కృష్ణాజలాల పున:పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్, రాష్ట్ర భవిష్యత్, సీమ ప్రాజెక్టులపై చర్చ పేరుతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఓబులేసు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దక్షిణాధిలో బిజెపి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అడ్డదిడ్డంగా వ్యవహరిస్తోందన్నారు. ఎగువ రాష్ట్రమైన కర్నాటకలో అప్పర్‌భద్రను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే గాకుండా రూ.ఆరు వేల కోట్లను కేటాయించడంపై సీమలో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గమైన పులివెందులలోని సాగునీటి ప్రాజెక్టులకు తీవ్రమైన ఎద్దడి ఎదురుకానుందని తెలిపారు. ఇది చాలదన్న ట్లుగా తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో కృష్ణాజలాలను పున:పంపిణీ చేయాలనే పేరుతో బ్రిజేష్ ట్రిబ్యునల్‌ను వేయడం దుర్మార్గమని తెలిపారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఉండగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. కృష్ణా జలాలను పున:పంపిణీ చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్ట పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కృష్ణా జలాల పున:పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తే అఖిలపక్షాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను నిలదీశారు. కేంద్ర ఏజెంటుగా వ్యవహరించడం మానుకుని ప్రజల ప్రయోజనాలకు పాటుపడాలని హితవు పలికారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలైన వైసిపి, టిడిపి దొందూదొందూగా వ్యవహరిస్తు న్నాయని విమర్శించారు. రాయలసీమ వ్యాప్తంగా చర్చ నడిచేలా కార్యాచరణకు రూపకల్పన చేస్తామన్నారు. కడప నడిబొడ్డున రాయలసీమ డిక్లరేషన్ పేరుతో ప్రగల్భాలు పలికిన దొంగల్లారా ఏమైంది మీ చిత్తశుద్ధి అని పరోక్షంగా బిజెపి నేతలనుద్దేశించి విమర్శ నాస్త్రాలు సంధించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతు నెత్తిన రూ.75 వేల అప్పు ఉండగా, రాష్ట్రంలో 2.45 లక్షలు అప్పు ఉందన్నారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉండగా, కౌలురైతుల ఆత్మహత్యలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని తెలిపారు. పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి రాహుకేతువులుగా మారాయన్నారు. నీటిపారుదల రంగానికి ఏడు విధాలుగా అన్యాయం చేస్తున్నాయని ఏకరువు పెట్టారు. జిఎన్ఎస్ఎస్ పరిధిలో గండికోట, సర్వరాయసాగర్, వామికొండ, పైడిపాలెం, గండికోట లిఫ్ట్, చిత్రావతి, తుంగభద్ర హైలెవల్, లోలెవల్ తదితర ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ కృష్ణా జలాల పున:పంపిణీతో రాయలసీమ ఎడా రిగా మారుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయా లకు అతీతంగా పోరాటం చేయాలన్నారు. రైతు నేత దశ రథరామిరెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ళ అధికారంలో కొనసాగాలనే ఉద్దేశంతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం తగదని హెచ్చరించారు. మీ రాజకీయ, వ్యక్తిగత ఆస్తుల పరిరక్షణ కోసం రాష్ట్రాన్ని బలి చేయాల నుకోవడం అన్యాయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీచే అవకాశాలు ఉన్నాయనే అంచనాతో దిగువ రాష్ట్రాల హక్కులను బలిపెట్టడం అనుచితమన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ కంటెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్తే, ఆంధ్రప్రదేశ్ పాలమూరు ప్రాజెక్టుపై కంటెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్లకపోవడంలోని మతలబేమిటో తెలియడం లేదన్నారు. కృష్ణానదీ జలాల బోర్డును, ఎలక్ట్రిసిటీ బోర్డులను కర్నూలు నుంచి విశాఖ తరలించడం అర్థం లేని వ్యవహారమని తెలిపారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య రిజర్వాయర్ పునరుద్ధరణ సంగతి అటుంచితే మృతుల పరిహారానికి దిక్కులేకుండా పోయిందన్నారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వనజ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జనచైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణ్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ ప్రసంగించారు. సదస్సుకు నగరంలోని పలువురు పుర ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

లక్ష్యాలను వంద శాతం సాధించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో అధికారులకు కేటాయించిన లక్ష్యాలు వంద శాతం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ గిరీష హెచ్ఒడిలకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలలో కలెక్టర్ గిరీష వివిధ శాఖల హెచ్ఒడిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ జరిగే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌కు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో నోట్స్ తయారు చేసి విసికి హాజరు కావాలని పేర్కొన్నారు. జిల్లాలోని హెచ్ఒడిలు తమకు కేటాయించిన లక్ష్యాలు సాధించడంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రక్తహీనత లోపం ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి సరైన పోషకాహారం అందించి రక్తహీనత నివారణకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. గర్భిణులు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా వారికి పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లలలో బరువు తక్కువ ఉండడం, ఎదుగుదల లోపం వంటి సమస్యలకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యాశాఖ పరిధిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. 5 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు ఉన్న చిన్నారులను ఖచ్చితంగా బడిలో చేరేలా చూడాలని, ఇందుకోసం మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడిబయట ఎవరు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా పక్కాగా పరిశీలన చేసి తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. పెండింగ్ అప్లికేషన్లు ఒక్కటి కూడా ఉండడానికి వీలులేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఆరోగ్య వివరాలను సేకరించడం జరిగిందని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరంలో వారికి అవసరమైన పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు, ఇచ్చే బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలందరు ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకునేటట్లు చూడాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇచ్చిన లక్ష్యాలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

రాజశేఖరుడే 'రాణా ప్రతాపుడు' : 'మూలే'

ప్రజాశక్తి-కడప అర్బన్

దుర్భాక రాజశేఖర శతావధాని తాను రచించిన 'రాణాప్రతాపసింహ చరిత్ర' కావ్యంలో 'నేనె నీవయితొ నీవే నేనయితొ రూపింపంగ రాకుండె' అని చెప్పుకుని 'రాజశేఖరుడే రాణాప్రతాపుడుగా' అన్న చందంగా తెలుగు సాహిత్య చరిత్రలో అజరామరంగా నిలిచిపోయారని యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సిపిబ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం దుర్భాక రాజశేఖర శతావధాని 136వ జయంతిని నిర్వహించారు. ముందుగా రాజశేఖర శతావధాని చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా చారిత్రక కావ్యాలకు పుట్టినిల్లని, రాజశేఖర శతావధాని రాణా ప్రతాపసింహ చరిత్ర, గడియారం వేంకట శేషశాస్త్రి శివభారతం (శివాజీ ప్రబంధం), భూతపురి సుబ్రహ్మణ్య శర్మ శ్రీకృష్ణ భారతం వంటి గొప్ప చారిత్రక కావ్యాలు కడప గడ్డపైనే ఆవిర్భవించాయన్నారు. స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగుతున్న సమయంలో రాజపుత్రవీరుడ్కెన రాణా ప్రతాపసింహ చరిత్రను కావ్యంగా రచించి తెలుగు ప్రజల్లో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపిన కవిసార్వభౌముడు రాజశేఖర శతావధానన్నారు. సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు ప్రసగించారు. కార్యక్రమంలో భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, మౌనిక, సిబ్బంది నీలకంఠేశ్వర్, హరికృష్ణ, పాఠకులు రంగా, జాహిదుల్లా, అశోక్ రాజు, ఇబ్రహీమ్, నాగేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : విసి

ప్రజాశక్తి కడప అర్బన్

కెఎల్ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథ రెడ్డి, విద్యార్థులను అభినందించి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు.మంచి ఉద్యోగాలు సాధించి కళాశా లలకు, తల్లి తండ్రులకు గౌరవం తేవాలని కోరారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కందుల గ్రూపులో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉన్నారు అని, వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

'మిట్స్'లో రోబోటిక్స్ ఇంజినీరింగ్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మిట్స్ కళాశాలలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఆఫ్ 3డి ప్రింటింగ్, సిఎన్‌సి మేచినింగ్ రోబోటిక్స్ ఫర్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్‌పై వర్క్‌షాప్‌ను విద్యార్థులకు నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ భవిష్యత్తులో 3డి ప్రింటింగ్‌కు డిమాండ్ పెరగనుందని, దానికి సంబంధించిన అప్లికేషన్స్ కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో మానవ అవయవాల ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం త్రీడీ ప్రింటింగ్ అవసరం కావచ్చు అని, ప్రస్తుతం దీని పై టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ ఉంటుందని తెలిపారు. వేగం, సామర్థ్యం, సరళత, డిజైన్ ఫ్రీడం, విశ్వసనీయత, కచ్చితత్వం వంటి అనేక ప్రయోజనాల కారణంగా ఈ టెక్నాలజీ వినియోగం భవిష్యత్తులో విపరీతంగా పెరగబోతోందని చెప్పారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయన్నారు. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ మెషిన్‌ల వాడకం రోజు రోజుకు ఎక్కువ అవుతున్నదన్నారు. మెకానికల్ రంగంలో రోబోటిక్స్ భవిష్యత్లో అత్యున్నత స్థానంలో నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, కన్వీనర్లు జగన్నాథ్ పట్టార్, రాఘవేంద్ర రాఘవేంద్ర, కో-కన్వీనర్ నగేష్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ యువరాజ్

సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

అధికార వైసిపి కుట్రలను తిప్పికొడదాం : 'చమర్తి'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అధికార వైసిపి కుట్రలను తిప్పికొడతామని, తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం ఆయన తొలిసారిగా మదనపల్లికి విచ్చేశారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గం నాయకులు షాజహాన్ బాషా ఆహ్వానం మేరకు బెంగళూరు బస్టాండులోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. చమర్తి జగన్మోహన్ రాజును షాజహాన్ బాషా పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న విధానాలతో రాష్ట్ర పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కేవలం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. షాజహాన్ బాషా మాట్లాడుతూ టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా జగన్మోహన్ రాజు నియామకం హర్షణీమన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఆయన నిర్విరామ కృషి చేశారని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం సరైన పదవిని అప్పజెప్పిందని కితాబునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జునైద్ అక్బరీ, ఎస్.ఏ.మస్తాన్, పఠాన్ ఖాదర్ ఖాన్, నాగూర్ వలి,షంషీర్,నాదెండ్ల విద్యాసాగర్, నవీన్ చౌదరి, బాలు స్వామి, దొరస్వామి నాయుడు, రాటకొండ మధుబాబు, మార్పూరి సుధాకర్ నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వారితో డిసిసి అధ్యక్షులు అల్లాబకష్

దేశప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ధ్యేయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని, 2024 ఎన్నికల్లో రాహుల్ నాయకత్వాన్ని బలపర్చి కాంగ్రెస్ విజయానికి ప్రజలు అండగా నిలస్తే తాము ఎప్పటికి మీకు అండగా ఉంటామని జిల్లా అధ్యక్షులు అల్లాబకష్ అన్నారు. బుధవారం కోళ్ళబైలు గ్రామ పంచాయతీ బాబు కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అల్లా బక్ష,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నకృష్ణ, జిల్లా ఆర్‌టిఐ అధ్యక్షులు పి.అమీర్, జిల్లా సోషల్ మీడియా చైర్మెన్ నరేష్,రాయచోటి మహిళా అధ్యక్షులు వై.వి.రమణమ్మ, బీసీ ఉపాధ్యక్షులు హబీబ్, రాయచోటి మండల అధ్యక్షులు నూరుల్లా హాజరయ్యారు.ఇందులో భాగంగా షమీవుల్లా, రిజ్వానా, షబ్బీర్, రియాజ్, మణి, చిన్ను, నిజాం, సుహేల్, నాసిర్, చోటు, రియాజ్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా అల్లాబకష్ మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం బాధ్యులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో మదనపల్లి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అందరూ కలసిరావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజాహితం కోసం కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గం బాధ్యులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని గుర్తుచేశారు.కాంగ్రెస్ చేసిన అభివృద్ధి అందరి కళ్ళముందు ఉందన్నారు.కాంగ్రెస్ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి చేరిన వారు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటామన్నారు.అంతే కాకుండా స్థానిక సమస్యలను గుర్తించి వారి పరిష్కారం కోసం ముందుంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపిందన్నారు. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, వై.సురేంద్రరెడ్డి, బీసీ నాయకులు చలపతి, డాక్టర్ ఎస్.కే.బాషా, మహబూబ్ పీర్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ అలీ, సీనియర్ నాయకులు వెంకటరమణ, బొమ్మిశెట్టి సుధాకర్, బక్షులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లికార్జునరెడ్డి

విజయలక్ష్మి మరణం సాహితీ లోకానికి తీరనిలోటు

ప్రజాశక్తి-కడప అర్బన్

పద్నాలుగు నవలలు రచించి నవలా సాహిత్యంలో విజయదుందుభి మోగించిన చక్కిలం విజయలక్ష్మి మరణం సాహితీ లోకానికి తీరనిలోటని యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమడలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం ప్రముఖ నవలా రచయిత్రి చక్కిలం విజయలక్ష్మి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా చక్కిలం విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ విజయలక్ష్మి కర్నూలులో జన్మించారని, చదువుకునే నాటి నుంచే సాహిత్యం వైపు దృష్టి మరల్చారని, భర్త చక్కిలం శ్రీనివాసరావు ప్రోత్సాహంతో 1973 నుండి ఆమె సాహిత్యంలో తనద్కెన ప్రస్థానాన్ని సాగించారన్నారు. ఆమె వందలాది కథలు, కథానికలు కూడా రాశారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, రచయిత కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ విజయలక్ష్మి అభిమాన రచయితలు శరత్, త్రిపురనేని గోపిచంద్, రావి శాస్త్రి అని, ఆమె వారి రచనల ప్రేరణతోనే రచనా రంగంలోకి వచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, మౌనిక, సిబ్బంది నీలకంఠేశ్వర్, హరికృష్ణ, పాఠకులు రంగా, జాహిదుల్లా, అశోక్ రాజు, ఇబ్రహీమ్, నాగేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

పిఎస్‌యు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రగతిశీల విద్యార్థి సంఘం రెండవ రాష్ట్ర మహాసభలను నవంబర్ 9, 10వ తేదీల్లో నెల్లూరు నగరంలో నిర్వహిస్తున్నామని ఈ సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బంగారం బిజెపి ప్రభుత్వం 2020 సంవంవత్సరంలో నూతన జాతీయ విద్యావిధానం తెచ్చిందన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తుచా తప్ప ప్పకుండ అమలు చేయడం కారణంగా రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూటపడ్డాయని పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యారని తెలిపారు. జిఒ నెంబర్ 77 కారణంగా ఉన్నత విద్యకు దూరం అయ్యారని తెలిపారు. ప్రభుత్వ వాసతిగృహాలలో చదువుచున్న విద్యార్థులకు గత నాలుగు నెలలుగా పెండింగులో వున్నా మెస్‌ఛార్జిలను విడుదల చేయాలనీ కోరారు. ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో అధిక ఫీజులను అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విద్యారంగ సమస్యలు పరిస్కారించాలని డిమాండ్ చేశారు. విద్య రంగ సమస్యల పరిస్కారం కోసం రెండవ మహాసభలలో ప్రణాళిక రూపొందించుకొని దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహింస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గణేష్, మల్లికార్జున, విద్యార్థులు శశి కుమార్, వంశీ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎపిఎండిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డికి యూనియన్ నాయకుల వినతి

మంత్రి, ఎంపీతో మాట్లాడుతున్న నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - ఓబులవారిపల్లి

ఎపిఎండిసి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, పోరాట కమిటీ కన్వీనర్ ఆర్.వెంకటేష్, కార్మికులతో పులిచెర్లలో గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం యాజమాన్యం ఇస్తోందని తెలిపారు. కొన్ని సెక్షన్స్ కార్మికులకు పనిచేస్తున్న పనిని బట్టి హోదా కల్పించకుండా అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. కార్మికులు చాలా ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని కార్మిక సంఘాలుగా యాజమాన్యం వారికి అనేక దఫాలుగా విన్నవించినా సమస్యను పరిష్కరించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎపిఎండిసి ఎమ్‌డితో మాట్లాడి జరిగిన లోటుపాట్లు సరిచేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ మీకు తప్పకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎటువంటి తప్పుచేయని నలుగురు కార్మికులను తొలగించిన విషయం తెలుపగా వెంటనే అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోరాట కమిటీ కో-కన్వీనర్ ఎ.అరుణావతి, ఎం.జయశ్రీ, ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ నారధాసు సుబ్బరాయుడు, పోరాట కమిటీ జెఎసి నాయకులు పి.దేవకుమార్‌రెడ్డి, మావిళ్ళ చంద్ర శేఖర్, పి.ఈశ్వరయ్య, గునిపాటి సుబ్రమణ్యం, పి.రమణయ్య, వర్మ, అరవింద్, రాజారెడ్డి, యం.లావణ్య, గునిపాటీ రవి, వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకాష్, జ్యోతి నాగరాజు, పెంచలయ్య, ఎంప్లాయీస్, యూనియన్ నాయకులు కుప్పాల సుబ్రమణ్యం, జి.వెంకటేష్ అంకయ్య బాబు, రహంతుల్లా, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కొండారెడ్డి

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

ప్రజాశక్తి-రామాపురం

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలం ఎక్కువ భాగం జాతీయ రహదారులు ఉండడంతో అధిక సంఖ్యలో వాహ నాలు రద్దీ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహ నాన్ని నడపరాదని, వాహనానికి సంబంధించిన ఆర్‌సి, లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని వాహనదారులను కోరారు. సీట్ బెల్ట్ కూడా తప్పక ధరించాలని ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కోకూడదని చెప్పారు. ప్రతి ఒక్కరూ జాతీయ రహదారిపై ప్రమాదాల నివార ణకు సహకరిం చాలని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న కుమార్‌యాదవ్

దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలి

ప్రజాశక్తి-కలికిరి

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కుమార్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలికిరి పట్టణంలో బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమార్‌యాదవ్ అధ్యక్షతన బిసి ఉద్యోగులు సమావేశమై బిసి కులాల జనాభా లెక్కల సేకరణ చేపట్టాలన్నారు. కులాలకు ధ్రువీకరణ పత్రాలు, రిజర్వేషన్లు ఇస్తున్నారని, కులాల పేరిటే కార్పొరేషన్లు, భవనాలు ఏర్పాటు చేస్తు న్నారని, కుల జనాభా మాత్రం సేకరించకపోవడానికి కారణమేంటని ప్రశ్నిం చారు. కులజనగనన చేపట్టి ఎవరెంత జనాభా ఉన్నారో తేలిస్తే , ఆ ప్రాతిప దికన సంక్షేమం, నిధులు, పథకాలు, కేటాయింపులు చేయడం సులభతర మవుతుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన అందరికీ తగిన న్యాయం జరుగు తుందని అన్నారు.బిసి ఉద్యోగుల సంఘ నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ సివిల్స్ ,గప్, వైద్యసీట్ల భర్తీ లోనూ రిజర్వేషన్ అమలులలో పారదర్శకత లేకుండా, ఒస్పష్టమైన విధానం లేకుండా అమలుచే స్తున్నందున బిసి అభ్య ర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నవంబరు 5 న జరిగే బిసిఇఎఫ్ తిరుపతి మహాసభకు బిసి ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగులు శివప్రసాద్ ,శంకర్ ,నీలకంఠ ,మురళీ ,సహదే , ఈశ్వర్‌రావు, సురేష్, మురళీధర్, హరినాథ్ పాల్గొన్నారు

నేడు ఎంపీ మిథున్‌రెడ్డి రాక

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతయ్యగారిపల్లి గ్రామంలో ఉదయం ఎనిమిది గంటలకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి రానున్నట్లు ఎంపిడిఓ రఘురాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, గ్రామ సచివా లయ కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

దసరా నవరాత్రులలో భాగంగా నాల్గవ రోజు శ్రీమహాలక్ష్మి అలంకారంలో సర్వమం గళా దేవి అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ, దరకర మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ హరి స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు అమ్మవారు రోజుకు ఒక్కొక్క అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని అర్చకులు శ్రీ హరి స్వామి తెలిపారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, ఓబులేరెడ్డి, సుదర్శనమ్మ పాల్గొన్నారు. **రామాపురం :** మండలంలోని నీలకంఠ రావు పేట సమీపంలో ఉన్న దర్శనాయినికోనలో కొలువైన శ్రీ సద్గురు దత్తా మాతాజీ గణపతి దేవిగా అలంకారంలోను, నీలకంఠరావుపేట వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీగాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బెంగళూరుకు చెందిన వేద పండితులచే ఉదయం నుంచి మహాగణపతి పూజలు, గంగపూజ, హోమాలు నిర్వహించారు. **తంబళ్లపల్లె :** మండలంలో పలు ఆలయాలలో నవరాత్రుల్లో భాగంగా బుధవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లయ్య కొండపై వెలసిన గౌరీదేవి ఆలయంలో పూజారి శేఖర్ అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. **నందలూరు:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరీదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు కృష్ణమూర్తి అలం కారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బందాశ్యాంకుమార్ శివకుమార్ శర్మ ఆలయ అర్చకులు చెరుకుమల్లు మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం, శివలింగానికి పాలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్ర నామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఉదయమే ఆలయానికి వచ్చి చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో శెట్టి ఉమ్మడిశెట్టి ఆర్య వైశ్య సంఘం నరసింహారావు, అధ్యక్ష, కార్యదర్శులు యింబ లూరు నరసింహాస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్ఠి, సెక్రటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యింబలూరు నరసింహప్రసాద్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా తంబళ్లపల్లి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లిలో చరిత్రాత్మకమైన టివిఎస్ బంగ్లాలను శ్రీ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కేంద్రంగా తీర్చి దిద్దేందుకు శ్రీకారం చుట్టారు. బుధవారం టివిఎస్ కుటుంబీకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త టివిఎస్ అరవిందరెడ్డి, బెంగళూరు శ్రీ రామకృష్ణ మఠం ప్రతినిధులు బిరిశ్ ఆనంద్ జీ, బోధ స్వరూపానంద్ జీ, కడప రామకృష్ణ మఠం ప్రతినిధులు అనుపమానంద్ జీ, స్వామి శంకర్ నంద జీలు టివిఎస్ బంగళాలను సందర్శించారు. స్థానిక కొండంద రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజలతో చర్చించి అభిప్రాయాలు సేకరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ప్రజలు కోరారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, కుట్టు శిక్షణ, గార్మెంట్ ఏర్పాటుతో ఉపాధి, యువతకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నత విద్యావంతుల ద్వారా సుస్థిర వ్యవ సాయంపై అవగాహన కల్పించి, సుస్థిర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపై రామకృష్ణ మఠం స్వామీజీలు శావదానంగా స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : జెసి

ప్రజాశక్తి - ములకలచెరువు

ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు చొరవ తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. బుధవారం ములకలచెరువు మండల కేంద్రంలోని సిఎల్‌ఆర్‌సి భవనంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై 68 అర్జీలు, హౌసింగ్ పై పది అర్జీలు, పంచాయతీరాజ్ సమస్యలపై 12 అర్జీలు ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. సత్వరమే పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలపై ఎప్పటికప్పుడు విచారించి, న్యాయం జరిగేలా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్‌ఎన్ ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ సందీప్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, ఎంఇఓ, జడ్‌పిటిసి మోహన్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజలు ఉన్నారు

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జెసి ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్

ఆరోగ్యానికి పెద్దపీట :'మేడా'

రాజంపేట :సురక్షకిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే మేడా, జడ్‌పిచైర్మన్ ఆకేపాటి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మిట్టమీదపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం లక్షల మంది వైద్య సిబ్బందితో రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సిఎం శ్రీకారం చుట్టారని అన్నారు. ఇంటింటికి వెళ్లి అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించేందుకు వాలంటీర్ల ద్వారా, సిబ్బంది ద్వారా మంచి కార్యక్రమాన్ని అందుబాటులో తీసుక వచ్చారన్నారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, స్పాట్ కౌంటర్, రెఫరల్ కౌంటర్, ఒపి గదుల వద్ద వైద్యులు పరీక్షించే కౌంటర్లు, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, ఐ చెకప్ కౌంటర్లను, పౌష్టికాహార అవగాహన కోసం ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్ కౌంటర్ లను సందర్శించారు. కార్యక్రమంలో అన్నమాచార్య కళాశాల చైర్మన్ చొప్ప యల్లారెడ్డి, వైసిపి మండలాధ్యక్షులు రామ్మోహన్ నాయుడు, మండల జేసిఎస్ కన్వీనర్ మందరం గంగిరెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు సత్యాల రామకృష్ణ, అరిగెల సౌమిత్రి, డిసిఎంఎస్ చైర్మన్ దండు గోపి, దాసరి పెంచలయ్య పాల్గొన్నారు. **నందలూరు :** స్థానిక లేబాక గ్రామపంచాయతీలో ఎంపిడిఓ సౌభాగ్యమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మేడామల్లికార్జునరెడ్డి, ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకునే రోగులను వారు పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పల్లెల్లో పేదల కుటుంబాలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి గడపలో చిరునవ్వులు చూడాలన్నదే సిఎం జగనన్న సంకల్పం అన్నారు. **రామాపురం :** ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ హైదర్‌వలి అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్‌కుమార్, సర్పంచ్, ఎంపిటిసి, నాయకులు పఠాన్ ఆయుబ్ ఖాన్‌లు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని వత్తలూరు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహకుమార్, ఎంపిడిఓ రఘురాం, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సానేశేఖర్, మూరి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా పేర్కొన్నారు. కురువంక పిహెచ్‌సి పరిధిలోని గ్రామ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా హాజరయ్యారు. ముందుగా కురువంక ఎంపిటిసి బెలే హారతి, బెలే రెడ్డి ప్రసాదులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారన్నారు. వ్యాధుల నుండి ప్రజలను కాపాడే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా మూడువేలకు పైగా జబ్బులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఇ.రెడ్డెమ్మ వెలుగు చంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టి.శ్రీనివాసులు రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజామ్, ఎంపిటిసి హారతి, మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు నాగరాజు, అనంత మునిశేఖర్ పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

జెసికి వినతిపత్రం ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-వీరబల్లి

మండల కేంద్రమైన వీరబల్లి బస్టాండు ఆవరణంలో మరుగు దొడ్ల సౌకర్యం కల్పించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దివీటి నరసిం హులు బుధవారం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబల్లిలో ఉన్న బస్టాండ్‌లో మరుగుదొడ్ల సౌకర్యం లేక అనేక గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, పురుషులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రయాణీకులు కాలకృత్యాలు తీర్చుకోడానికి బయటకు వచ్చే లోపే వారు వెళ్లాల్సిన ఊరి బస్సు వెళుపోతుండటంతో సమయానికి వారి ఊర్లకు చేరుకోలేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రాజకీయ నాయకులు కానీ, ప్రభుత్వ అధికారులు ప్రయాణీకుల సమస్యను గుర్తించిన పాపాలు పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు సంచరిస్తున్న ప్రదేశంలో మరుగుదొడ్లు, తాగునీరు, ఇతర అవసరాలకు అవసరమైన నీటి సదుపాయాలు, తప్పనిసరిగా ఉండాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణంలో స్త్రీ , పురుషులకు మరుగుదొడ్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం: ఎంపీ

ప్రజాశక్తి-కలికిరి

రాష్ట్రాభివృద్దే వైసిపి ప్రధాన లక్ష్యమని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం సందర్భంగా చెరువు ముందుర పల్లెలో వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం, జూనియర్ కళాశాల సమీపంలో సచివాలయం ప్రారంభోత్సవం, స్థానిక ఇందిరమ్మ కాలనీలో మానవతా కార్యాలయ ప్రారంభోత్సవం, బస్టాండ్ సమీపంలో ఎస్‌పిఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సీనియర్ నాయకుడు చదివే సతీష్ రెడ్డి గృహం నందు తేనేటివిందు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కలికిరి మండల కేంద్రంలో దాదాపు 50 వాటర్ ప్లాంట్లను ప్రారంభించినట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీలకు మసీదుల అభివృద్ధి కొరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామాలలో సిమెంట్ రోడ్లు, బోర్లు మంజూరు తదితర అంశాల పైన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, ప్రచార కార్యదర్శి ఆగాముద్దీన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి హరి, సతీష్ రెడ్డి, మధు రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి , నల్లారి తిమ్మారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డిలు పాల్గొన్నారు.

రెడ్డివారిపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

'చమర్తి'ని సన్మానించిన బిసి నాయకులు

జగన్మోహన్ రాజును సన్మానిస్తున్న పి.సురేంద్ర యాదవ్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా బుధవారం మదనపల్లి పర్యటనకు విచ్చేసిన చమర్తి జగన్మోహన్ రాజును పట్టణంలోని తిరుపతి రోడ్డులోని రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిత్య కృషివలుడు జగన్మోహన్ రాజుఅని, పార్టీ అభివృద్ధి కోసం ఆయన అలుపెరగని కృషి చేశారని కొనియా డారు. అటువంటి వ్యక్తి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులు కావడం శుభపరిణామమన్నారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమిష్టిగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుందా మన్నారు. అధినేత చంద్రబాబు,యువనేత నారాలోకేష్ సూచనలు, సలహాల మేరకు పనిచేసి రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తెలుగు దేశం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎ.మస్తాన్, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దొరస్వామినాయుడు, బెస్త సాధికార సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మొటుకు శివ, దుబ్బిగాళ్ల భాస్కర్, అలం వల్లి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబుపై అభియోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఓటమి భయంతోనే చంద్రబాబుపై అవినీతి అభియోగం మోపారని మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని, కొండామారిపల్లి పంచాయతీ, ఇసుకనూత పల్లిలో బాబు తో మేము కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి ప్రస్తుతం నాయకత్వం లోపించిందని చంద్రబాబు మరల ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. వైసిపి పాలనలో అవినీతి, అరచకాలు పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ఓటమి భయంతోనే చంద్రబాబుపై అక్రమంగా అవినీతి, ఆరోప ణలతో అరెస్టు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్ , మదనపల్లి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి చల్లా శ్రీనివాసులు, యునిట్ ఇంచార్జి రమణ యాదవ్, కత్తి లక్ష్మన్న, నాయకులు రవీంద్ర, జయరామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాబుతో మేము కార్యక్రమంలో టిడిపి నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న తాళ్లపాక సుబ్రహ్మణ్యం

బిఎస్‌పి మండల కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

బిఎస్‌పి మండల కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల బుధవారం పుల్లంపేటలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం ఆధ్వర్యంలో తాళ్లపాక సుబ్రహ్మణ్యంకు రాష్ట్రకమిటీ పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పార్టీలో తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు పార్టీకి, తనను నమ్ముకున్న ఉన్న ప్రజలకి నిరంతరం సేవ చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో బిఎస్‌పి బలోపేతానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలతో కలిసి కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి అధ్యక్షులు యుగంధర్, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శివశంకర్, మస్తానయ్య, హేమంత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న లైబ్రేరియన్ రెడ్డిశేఖర్

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి-వీరబల్లి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు గ్రంథాల యాన్ని సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ రెడ్డిశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గ్రంథాలయంలో విద్యార్థులచేత నీతికథలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, జాతీయ నాయకుల చరిత్రలు, ఇంగ్లీష్ గ్లామర్ బుక్స్ చదివిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సెలవులలో విద్యార్థులు కాలాన్ని వృధా చేసుకోకుండా ప్రతి ఒక్కరూగ్రంథా లయాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులకు చదువు తోపాటు కామర్స్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మహేష్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జనసేన పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీగా మైఫోర్స్ మహేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి పదవిని అప్పగించిన జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌కు, పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి, జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి నాగబాబుకు కృత జ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కల్యాణ్ ఆశ యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలుపుతున్న మహిళలు

దేవాండ్లపల్లిలో తాగునీటి సమస్య

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

మండలపరిధిలోని జిల్లెలమంద పంచాయతీ దేవాండ్లపల్లికి చెందిన మహిళలు తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డుపై వచ్చి నిరసన తెలిపారు. గత 20 రోజుల నుంచి తాగునీటి మోటర్ చెడిపోయి నీళ్ల రాక ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. మా సమస్యను తీర్చండి మహా ప్రభో అంటూ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలను కోరారు. మోటర్‌కు మరమ్మతులు చేయించి సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని పంచాయతీ సెక్రటరీ సిబ్బుతుల్లా, ఇఓఆర్ గఫూర్ తెలిపారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

ఉద్యోగాలకు ఏడుగురు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మెకోరేట టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ బెంగళూరు వారు క్యాంపస్ సెలెక్షన్స్ లో ఏడుగురు విద్యార్థులు ఎంపిక ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఎస్.రామలిం గారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి మూడు లక్షల రూపాయల ప్యాకేజీ ఇవ్వబడుతుందన్నారు. వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్‌బాబు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.వి. వరప్రసాద్ హెడ్‌ఆఫ్ ఇసిఇ డిపార్ట్మెంట్, ఎల్ వేణుగో పాల్ రెడ్డి, హెడ్‌ఆఫ్ ఇఇఇ, టిపిఓ మనోజ్‌కుమార్, ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్ పి.లోకేష్, మునికుమార్ ఇతర విభాగాతిపతులు పాల్గొని విద్యా ర్థులను అభినందించారు.

అనుమతుల్లేని దుకాణాలు తొలగింపు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రొద్దటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తొలగించారు. 'ప్రజాశక్తి' దినపత్రికలో ఆదివారం 'అనుమతుల్లేని దుకాణాలు.. పట్టని అధికారులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా డిఎంకు, ప్రజాశక్తి దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

మైదుకూరు చేరుకున్న పరిరక్షణ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర బుధవారం మైదుకూరుకు చేరుకుంది. మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులు రాజుకు ఘన స్వాగతం పలికారు. శాలువా, పూలమాలతో సత్కరించి మద్దతు పలికారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకొని సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమయ్య, నాగమోహన్, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.